GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును.
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 19-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చర్యలు శూన్యమేనా

- శ్రీ అంబికా ఆసుపత్రిలో హద్దు దాటి వైద్యం చేస్తున్న శంకర్ దాదా ఆర్ఎంపి..
- తనిఖీలు చేయకుండా 'మామూళ్లు'గా తీసుకుంటున్న వైద్యఆరోగ్య శాఖ అధికారులు.
- అధికారుల తీరు పై అనుమానాలు వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు.

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**

నిబంధనలకు విరుద్ధంగా ఎంబీబీఎస్ డాక్టర్ పట్టా పేరుతో ఆసుపత్రి అనుమతి పొంది చికిత్స మాత్రం ఒక ఆర్.ఎం.పి అందిస్తున్న సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నట్టు తెలుస్తుంది.ఈ ఆర్ఎంపీ తతంగమంతా సంబంధిత అధికారులకు తెలుసిన కానీ వారికీ పట్టించుకునే తీరిక లేకపోవడంతో ఆయన ప్రథమ చికిత్స చేయాల్సింది పోయి..ఎంబీబీఎస్ స్థాయిలో సొంత వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ తన వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయల సాగిస్తున్నాడు.




4లో

# అంతర్రాష్ట్ర ముఠాల హల్‌చల్

**వరుసగా స్నాచింగ్‌లు.. దొంగతనాలు పండుగ వేళ.. పడగ విప్పిన దొంగలు**

**పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేయండంటూ సామాన్యుల వినతి**

స్నాచింగ్‌లు.. దొంగతనాలతో అంతర్రాష్ట్ర దొంగల ముఠాలు హల్‌చల్ చేస్తున్నాయి. సంక్రాంతి పండుగ వేల దొంగతనాలు జరుగుతాయని ముందస్తుగానే పోలీసులు ప్రజలకు జాగ్రత్తలు చెప్పారు.. అయితే అందుకు తగ్గట్టుగా పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేయకపోవడంతో దొంగలు స్వైర విహారం చేశారు. ఎల్బీనగర్ జోన్‌లో స్నాచర్లు విరుచుకుపడగా ఉప్పల్ జోన్‌లో వరసగా ఇండ్ల తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడ్డారు. అలాగే సైబరాబాద్ పరిధిలో మరికొన్ని చోట్ల కూడా స్నాచింగ్, దొంగతనాలతో ప్రజలను భయాందోళనకు గురిచేశారు. దీంతో ఈ ముఠాలను పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాలను పోలీసులు రంగంలోకి దించారు. చైతన్యపురి ఠాణా పరిధిలో రెండు ఘటనలు, హయత్‌నగర్‌లో ఒకటి, నాగోల్‌లో మరొక స్నాచింగ్ ఘటన శనివారం జరుగగా, అంతకు ముందు రోజు పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధితో పాటు మరికొన్ని ప్రాంతాల్లో స్నాచింగ్‌లు జరిగాయి. అలాగే మేడిపల్లిలో 8 ఇండ్లలో వరుస దొంగతనాలు చోటు చేసుకున్న మరుసటి రోజే ప్రతాపసింగారంలోను వరుసగా మూడు ఇండ్లలో దొంగతనాలు జరిగాయి.

**నాడు ఆ ముఠాలకు వణుకు!**

బీఆర్ఎస్ హయంలో అంతర్రాష్ట్ర ముఠాలను పోలీసులు ఉక్కుపాదంతో అణిచివేశారు. స్నాచింగ్‌లు, దొంగతనాలకు హైదరాబాద్ వైపు రావాలంటేనే అంతర్రాష్ట్ర ముఠాలు వణికిపోయే పరిస్థితి ఉండేది. ఉమ్మడి రాష్ట్రంలో వరుసగా ఒకే రోజు 10 స్నాచింగ్‌లు జరిగిన సందర్భాలున్నాయి. ఆనాడు మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లాలంటే తప్పని సరిగా కొంగు కప్పుకొని వెళ్లాలంటూ పోలీసులే స్వయంగా సూచనలు చేసేవారు. అలాంటి పరిస్థితిని గుర్తించి చైన్‌స్నాచింగ్ ఘటన జరగకుండా బీఆర్ఎస్ హయంలో పకడ్బందీ ప్రణాళికలతో నేరస్థుల ముఠాలను కట్టడి చేశారు.

# నూతన పంపు మోటారు బిగించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) జనవరి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని(కొత్తగూడెం)4వ వార్డ్ పరిధిలోని నాగం ఇస్తారి ఇంటి ముందు గల బోరు గత సంవత్సరం కాలం నుండి పాడైపోయి నిరుపయోగంగా ఉండటం గమనించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ కాలనీవాసుల అవసరాల నిమిత్తం ఆదివారం రోజు రూ: 45,000(నలభై ఐదు వేల రూపాయలు)వెచ్చించి కొత్త మోటరు పంపు బిగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది,కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య నేత, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహా గౌడ్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని, పేదలు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, సాగు--తాగునీటి ప్రాజెక్టులు వంటి అనితరసాధ్యమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రజాజీవితంలో చేసిన సేవలు, రాజకీయాల్లో తీసుకువచ్చిన సంస్కరణలను అభిమానులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. రాజకీయాలను సేవగా మలిచిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి



చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహా గౌడ్‌ను టీడీపీ ఆధ్వర్యంలో నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సీమ లింగయ్య, సీనియర్ నాయకులు బొడిగె విజయ్ కుమార్ గౌడ్, మిద్దెల యాదగిరి, మాజీ సింగిల్విండో చైర్మన్ అంతటి శ్రీనివాస్ గౌడ్, రత్నం నర్సింహ, జవాజి మత్స్యగిరి, మిద్దెల రామలింగయ్య, అంబాల మారయ్య, బొడిగె యాదయ్య, గోపగోని భాషా, బడే అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ బరిలో జనసేన సమరశంఖం

- క్యాతన్‌పల్లి 22 వార్డుల్లో పోటీకి సిద్ధం
- పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలే మా బలం : మంతెన సంపత్ కుమార్

**రామకృష్ణాపూర్, జనవరి 18 (క్రైమ్ మిర్రర్):** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో జనసేన పార్టీ పోటీకి సిద్ధమైందని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ మంతెన సంపత్ కుమార్ వెల్లడించారు. ఆదివారం క్యాతనపల్లిలో జిల్లా జనసేన నాయకులు అర్చనపల్లి చరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలోని మొత్తం 22 వార్డుల్లో జనసేన అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు తెలిపారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా జనసేన పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇప్పటికే పార్టీ క్యాడర్, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారానికి సిద్ధంగా ఉన్నారని, గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతమైన క్యాతనపల్లిలో జనసేనకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో 'గాజు గ్లాసు' గుర్తుపై ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లితో పాటు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో



కూడా జనసేన అభ్యర్థులను రంగంలోకి దింపుతున్నట్లు తెలిపారు. స్థానిక అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన అజెండాగా ముందుకు సాగుతామని నాయకులు వెల్లడించారు. ఈ ఎన్నికల ద్వారా క్యాతనపల్లి మున్సిపాలిటీలో రాజకీయ మార్పుకు నాంది పలుకుతామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన రాష్ట్ర యూత్ ఆడ హాక్ కమిటీ సభ్యుడు మాయ రమేష్ విద్యార్థి విభాగం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆవుల సాగర్ పిట్టల సుధాకర్, పట్టణ నాయకులు వాసాల అజయ్ కుమార్, మనక రాకేష్ ,వెంగళ శ్రీనివాస్ ,బోయిని జగదీశ్వర్, మేకల పవన్ కళ్యాణ్, రమేష్ ,పవన్ వరుణ్, రాజ్ తదితరులు పాల్గొన్నారు

# పబ్బు రాజు గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేప శ్యాంసుందర్

**చౌటుప్పల్.జనవరి 18. క్రైమ్ మిర్రర్ :** దండు మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నేతాజీ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలను నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేప శ్యాంసుందర్ ముదిరాజ్ పబ్బు రాజు గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదినం వేడుకల్లో సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, నేతాజీ యువజన సంఘ సభ్యులు ఈడ్డుల మస్తాన్ బాబు యాదవ్, ఈడ్డుల ఇంద్రసేన,గుండ్ల అశోక్, సుక్క కృష్ణ,నెల్కికంటి హరిప్రసాద్,ఈడ్డుల బాబు,దౌడి వేంకటేష్, ఈడ్డుల కేశవ్, ఎల్లంకి సురేష్,బుర్ర శివ కుమార్,కంచర్ల మధుసూదన్,దౌడి లింగస్వామి, రాచర్ల సందీప్, ఈడ్డుల పరమేష్, బుర్ర విజయ్ దౌడి, సురేందర్,



గుండ్లలింగస్వామి,చందుపట్ల సాయి నేత,దౌడి రాజేష్,పక్కీరు ప్రభాకర్ రెడ్డి,బుర్ర శ్రీకాంత్,పెంబళ్ళ శ్రీకాంత్ సిల్వేరు సాయి,ఈడ్డుల నరేష్,ఈడ్డుల రాజేష్,ఈడ్డుల వంశీ,కంచర్ల నవీన్ రెడ్డి, తిరమలేష్,సాయికిరణ్, ముదిగొండ చింటు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేటలో యశోద, గ్లోబల్ ఐ హాస్పిటల్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్**

**ఎల్బీనగర్ 18, (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** కొత్తపేట్ డివిజన్ పరిధిలోని కమర్షియల్ టాక్స్ కాలనీ లో శ్రీ మైసమ్మ దేవాలయం వద్ద యశోద హాస్పిటల్ మరియు గ్లోబల్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిజెపి నాయకులు ఊరెళ్ళి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో బిపి, షుగర్ సాధారణ ఆరోగ్య పరీక్షలు మరియు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనదని ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు పేదల, మధ్య తరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, ముందస్తు వైద్య పరీక్షల ద్వారా అనేక రోగాలను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించుకోవచ్చు అని భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, వినోదిని, జిహెచ్ఎంసి కార్మికులు కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపరాజుపల్లి పోస్ట్ ఆఫీస ఎత్తివేత

- ఎత్తివేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించిన మాల మహానాడు నాయకులు సంగిశెట్టి దేవదాస్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లిలో ఉన్న పోస్ట్ ఆఫీస్ ఎత్తివేసేందుకు అధికారులు నిర్ణయించడం పట్ల వలిగొండ మాల మహానాడు నాయకులు సంగిశెట్టి దేవదాసు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తీసుకోకపోతే భారీ ఎత్తున ఉద్యమము చేపట్టక తప్పదని హెచ్చరించారు. దాదాపు 40 సంవత్సరాల నుండి గ్రామంలో కొనసాగుతున్న పోస్ట్ ఆఫీస్,పోస్ట్ ఆఫీస్ లో అనేకమంది ఖాతాదారులు ఉన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పొందేందుకు ఈ కార్యాలయంపై పూర్తిగా ఆధారపడి ఉన్నారని దేవదాసు అన్నారు. గోపరాజు పల్లి గ్రామం నుండి ఇప్పుడు కొత్తగా పోస్ట్ ఆఫీస్ ను ఇక్కడ నుండి ఎత్తివేయడానికి కుట్రలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు కీలకమైన పోస్ట్ ఆఫీస్ ను యధావిధిగా కొనసాగాలని తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఉద్యమం చేపడతారని హెచ్చరించారు.



# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**




**భూదాన్ పోచంపల్లి, జనవరి 18(క్రైమ్ మిర్రర్):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. ఆదివారం పోచంపల్లి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం గూడూరు రాంరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పట్టణంగా ఏర్పడ్డ తర్వాత గత పాలకులు పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధం వంటి ప్రాథమిక సమస్యలను కూడా సరిగా పరిష్కారం చేయలేకపోయారని విమర్శించారు. పట్టణంలో నివసిస్తున్న అనేకమంది పేదలకు నేటికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానంగా పట్టణంలో ఉన్న చేనేత కార్మికులు మరియు వివిధ సంఘటిత, అసంఘటిత కార్మికులు కూడా తమ నివాస ప్రాంతాల్లో ఉన్న మౌలిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బలమున్న స్థానాలలో సిపిఎం అభ్యర్థులు పోటీ చేస్తారని ప్రజలు నీతిగా, నిజాయితీగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. పోచంపల్లి పట్టణంలోని నివాస ప్రాంతాల సమస్యలపై పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని నిరంతరం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, చేనేత కార్మికులు, ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల సమస్యలపై సిపిఎం పనిచేస్తుందని అన్నారు. వార్డుల్లో ఉండే డ్రైనేజీలు, నీటి సమస్యలు, విద్యుత్తు సమస్య, రోడ్లు, పార్కులు, వార్డుల అభివృద్ధి జరగాలన్న, పట్టణం అభివృద్ధి కోసం నిజాయితీగా పోరాడాలన్న సిపిఎం వారికె సాధ్యమవుతుందని తెలిపారు. అలాంటి వారికి ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు. నేడు రాజకీయాలను వ్యాపారంగా మార్చారని డబ్బులు, మద్యము తదితర తాత్కాలిక ప్రయోజనాలను చూపెట్టి ఓట్లు దండుకొని అభివృద్ధిని మరిచి రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. నీతి నిజాయితీతో ప్రజల కోసం పాటుపడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజా గొంతుకగా మున్సిపాలిటీలలో పనిచేయడానికి సిపిఎం అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని పట్టణ ప్రజలకు నర్సింహ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, భేతి కమలమ్మ, పొన్నమోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా శికిలమెట్ల సతీష్ నాయి

**నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 18(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి) మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా కేపిఆర్ ఎస్టేట్ అధినేత, సంస్థాన్ నారాయణపురం మండలం నాగమోని గూడెం గ్రామానికి చెందిన శికిలమెట్ల సతీష్ నాయి నియామకమయ్యారు ఈ మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నియామక పత్రాన్ని అందించారు. శికిలమెట్ల సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నన్ను మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించి నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు, చౌటుప్పల్, చండూరులో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

# మూసీ జల కాలుష్యం నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్.**




**భూదాన్ పోచంపల్లి, జనవరి 18(క్రైమ్ మిర్రర్):** మూసీ జల కాలుష్యంను అరికట్టి మూసీ ఆయకట్టు ప్రాంతాన్నికి ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జలాలు అందించి కాలుష్యం నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి సిపిఎం గ్రామ శాఖ సమావేశం పార్టీ కార్యాలయంలో జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని మూసీ విషపు నీరు కమ్మేసిందని, ఏళ్ల తరబడి గత్యంతరం లేక ప్రజలు ఈ నీటిని వాడుతూ పంటలు పండిస్తున్నారని దానితో బువ్వ పెట్టే భూమే విషయమౌతుందని ఆవేదన చెందారు. మరో వైపు ప్రజారోగ్యము, పశు, మత్స్య సంపద, జీవజాలం యొక్క మనగడు ప్రశ్నార్థంగా మారిందని తెలిపారు. మూసీ నీళ్ల కాలుష్యంతో అనేక రకాలైన జబ్బులు, చర్మవ్యాధులు, క్యాన్సర్ లాంటి రకరకాల రోగాల బారిన పడి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. 40 ఏళ్ల క్రితం తాగునీటి అవసరాలు తీర్చిన మూసీ నది ఇప్పుడెందుకు మురికి కోపంగా మారిందో పాలకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు ? మూసీ పరివాహక ప్రాంతం వెంట 12 వేలకు పైగా పరిశ్రమలు ఉన్నాయని ఆ పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం, వ్యర్థపదార్థాలతో మూసీ కాలువ మురికి కూపంగా, డంపింగ్ యార్డ్ గా మార్చారని దీనిని నివారించవలసిన పాలకులు ఓట్ల రాజకీయం తప్ప ప్రజల ఆరోగ్యం పట్టడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం మూసీ ప్రక్షాళనలకు, కాలుష్య నివారణకు తగు చర్యలు చేపట్టాలని, ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జలాలను అందించాలని నర్సింహ డిమాండ్ చేసినారు. ఈ సమావేశానికి పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ నాయకులు అందెల యాదగిరి, అశోక్, బాత్క బిక్షపతి, కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి చేరిన గడ్డం రాము



**చౌటుప్పల్.జనవరి 18. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, చిన్న కొండూరు గ్రామానికి చెందిన సిపిఐ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు గడ్డం రాము భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి సమక్షంలో ఆయన కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులు పోటీ చేసిన అన్ని వార్డులలో బిజెపి జెండా విజయకేతనం ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షాగ చంద్రశేఖర్ రెడ్డి, చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్, సీనియర్ నాయకులు ఉడుగు యాదయ్య, బూత్ ప్రెసిడెంట్ కొండూరు వికాస్,స్వామి గౌడ్,కనక చారి, సైదులు,సందీప్, శివ కుమార్, సృజన్, రామకృష్ణ, ప్రకాష్,మధు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సైబర్ నేరాలు డ్రగ్స్ పైన అవగాహన కలిపించిన సీఐ హనుమంత్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో ఆదివారం రోజున ఆత్మకూరు (ఎం)సీఐ హనుమంత్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా రోడ్డు భద్రత,సైబర్ నేరాలు,డ్రగ్స్ పైన గ్రామ ప్రజలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ వార్డ్ మెంబర్స్,పెద్దలు, చిన్నలు,గ్రామ యూత్, పాల్గొన్నారు.



## రైల్వే ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో క్రీడలు ప్రారంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాళ్ల గూడెం సమీపంలో సోలిపురం శ్రీకాంత్ రెడ్డి (ఎస్ ఎస్ ఆర్) గ్రౌండ్ లో జనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రైల్వే ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో చిట్యాల నుండి బొమ్మాయిపల్లి స్టేషన్ వరకు విధులు నిర్వహిస్తున్న రైల్వే సిబ్బంది రాంభద్రా రావు క్రీడలు ప్రారంభించారు. క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు 26 జనవరి రోజు బహుమతులు పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాసాని ప్రసాద్, మామిడి కృష్ణ,కర్రె బిక్షపతి, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి..

**గొల్లగూడ సర్పంచ్ పర్వేద కవిత శేఖర్..**

**క్రీడా పోటీలో గెలుపొందిన వారికీ బహుమతి అందజేత.**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని గొల్లగూడ సర్పంచ్ పర్వేద కవితశేఖర్,ఉప సర్పంచ్ మహేందర్ అన్నారు.నవాబ్ పేట్ మండలం గొల్లగూడ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ పర్వేద కవితశేఖర్,ఉప సర్పంచ్ మహేందర్ ఆధ్వర్యంలో కబడ్డీ,వాలీబాల్, క్రికెట్ గ్రామ స్థాయి పోటీలు నిర్వహించారు.రెండు రోజుల పాటు సాగిన ఈ క్రీడాపోటీలు శనివారం ముగిశాయి.ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతి(ట్రోఫీ)లను సర్పంచ్ కవితశేఖర్,ఉప సర్పంచ్ మహేందర్,గ్రామ పెద్దలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో ఐక్యత,క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ క్రీడాపోటీలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి ఏదో ఒక ఆటలో ప్రావీణ్యులై ఉంటారని వారికి ఆ ఆటలు నేర్పిస్తే జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో పథకాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్,వార్డు సభ్యులు, గ్రామస్తులు శేఖర్, రాజేందర్, బురాన్, నాగేష్, ప్రవీణ్, దర్శన్, సుభాన్, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు

# పిటిఎన్ సేవా ట్రస్ట్ టీమ్ కీ టీ షర్ట్స్ స్పాన్సర్ గా నిలిచిన: మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల వెంకంభాయి తండ మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్ పిటిఎన్ క్రికెట్ టీం కి టీషర్ట్స్ స్పాన్సర్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరి నరసింహ,మల్లారెడ్డిగూడెం సర్పంచ్ అన్నం మల్లేష్ , పిటిఎన్ సేవ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్, బీసీ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బోయ శ్రీరాములు, మల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ నారి ఎట్టయ్య,పానుగోతు సంతోష్ నాయక్ ,పొడుగు సందీప్, పి టి ఎన్ టీం ప్లేయర్స్ పాల్గొనడం జరిగింద్ని



# చర్యలు శూన్యమేనా..?

**మామూళ్ల మత్తులో ఆరోగ్యశాఖ..?**

ఎంబిబిఎస్ అనుమతితో ఆస్పత్రి ఏర్పాటు చేసి అందులో నిబంధనలకు విరుద్ధంగా చికిత్స చేస్తుంది ఆర్ఎంపి అని తెలిసిన కూడా దానిపై నిఘా పెట్టాల్సిన వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు మామూళ్లకు అలవాటు పడి కళ్లు మూసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆ ఆసుపత్రిని తనిఖీలు చేయకుండా సంబంధిత శాఖ అధికారులు మౌనంగా ఉండటం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**పట్టుబడినా శిక్ష పడలే..**

గతేడాది 10వ తేదీన టీజీఎంసి వైస్ చైర్మన్ డాక్టర్ జి. శ్రీనివాస్ శ్రీ అంబిక ఆసుపత్రిలో అర్హతకు మించి వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ శ్రీధర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పోలీసులు వారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అదేవిధంగా డిఎంహెచ్వో,మండల వైద్యాధికారి రోహిత్ అర్హతకు మించి వైద్యం అందించొద్దని హెచ్చరించిన తీరు మార్చుకోకుండా అదే ఆసుపత్రిలో వైద్యాన్ని కొనసాగిస్తున్నాడు.ఇలా పట్టుబడిన శిక్ష పడకపోతుండటంతో..ఆ ఘటనల్లో దొరికిన ఆయన తిరిగి అదే నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ తనిఖీ 'మమ్ముళ్లు' గా తీసుకోవడంతో ఈ తరహా నేరాలకు




పాల్పడుతున్నారనే వినికిడి వినిపిస్తోంది. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఈ దోపిడీకి అంతం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆస్తి కోసం దారుణం..!

- **సొంత తమ్ముడిని హత్యచేసిన అన్న..**
- **బావమరిదితో కలిసి ఘాతుకం.**
- **తాండూరు పట్టణంలో ఘటన..**
- **పరిశీలించిన డీఎస్పీ నర్సింగ్ యాదయ్య..**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆస్తి కోసం అన్న సొంత తమ్ముడిని హత్య చేశాడు.బావ మరిదితో కలిసి దారుణానికి ఒడిగట్టాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది.తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య తెలిపిన ప్రాథమిక వివరాల ప్రకారం..తాండూరు పట్టణం మాణిక్ నగర్న్ మోసిస్,రెహమాన్ (27) అన్నదమ్ములు. గత కొన్ని రోజులుగా అన్నదమ్ముల మద్య ఇంటి విషయంలో ఆస్తి తగాదాలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆదివారం అన్న మోసిన తన బావ మరిది గౌస్ తో కలిసి రెహమాన్ పై పదునైన కత్తితో దాడి చేశాడు.మెడ, నడుము భాగంలో దాడి చేయడంతో రెహమాన్ కు తీవ్ర రక్తగాయాలయ్యాయి. రక్తపు మడుగులోనే రెహమాన్ మృతి చెందాడు. తమ్ముడిని హత్య చేసిన మోసిన్, అతని బావమరిది గౌస్ లు అక్కడి నుంచి పరారయ్యారు. డయల్ 100 ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, రూరల్ సీఐ



ప్రవీణ్ కుమార్, పట్టణ ఎస్ఐ అంబార్యలు సంఘటనలా స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు. పరిసరాలను పరిశీలించి పలు ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి మార్చురికి తరలించారు.మృతుని కుటుంభీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య తెలిపారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 18(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అవ్వారి సుబ్బారావు నేతృత్వంలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు కుందారపు యాదయ్య, వావిళ్ళపల్లి గ్రామపంచాయతీ వార్డు మెంబర్ వావిళ్ళ రేణుక సత్తయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటేపల్లి వెంకటేశం గౌడ్ , బొడ్డుపల్లి అంజయ్య , మోగుదాల రాములు గ్రామ శాఖ అధ్యక్షులు నీళ్ల జంగయ్య , బొల్లేపల్లి భగవంతు , అనుముల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా త్రీ టౌన్ ప్రాంతంలో ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు .

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలుగు దేశం వ్యవస్థాపక అధ్యక్ష్యులు స్వర్గీయ నందమూరి తారక రామరావు 30వ వర్ధంతి సందర్బంగా మూడవ టౌన్ హర్కారబావి సెంటర్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. సుమారుగా 1200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పాలట పెన్నిధి, తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన మహానయుడని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్ రావు, తెలుగు దేశం పార్టీ 35వ డివిజన్ అద్యక్ష్యుడు కందిబండ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసికర్ల రామనాదం, కూరపాటి వెంకటేశ్వర్ రావు,కేతినేని హరీష్, వనమా వాసు గుత్తా సీతయ్య,వడ్డే విజయ,కాళ్ళ పాపరావులు పాల్గొన్నారు. అనంతరం వచ్చిన అతిథులను శాలువాలతో సత్కరించారు. పులకల వెంకన్న, నున్నా నవీన్, సోమి శెట్టి వెంకటేశ్వర్లు, సిరికొండ వెంకటేశ్వర్లు, వాడేపల్లి బిక్షపతి, వడ్డే వెంకటేశ్వర్లు, పాపినేని కోటేశ్వరరావు, చౌడవరపు శ్రీనివాస్, యర్రా అప్పారావు, పులకల వీరయ్య, శ్రీనివాస్ రావు, కీతా వేణు,33వ డివిజన్ అద్యక్ష్యుడు సూరినేటి వెంకట రమణ, 34వ డివిజన్ అద్యక్ష్యుడు రావూరి మల్లికార్జున్ రావు తదితరులు ఉన్నారు.

## నూరేళ్ళ త్యాగాల స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుదాం

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి**



**చౌటుప్పల్.జనవరి 18. క్రైమ్ మిర్రర్ :** భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ 100 వసంతాల ముగింపు సందర్బంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగసభ కు చౌటుప్పల్ నుండి సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు తరలివెళ్లారు.వెళ్లే ముందు చౌటుప్పల్ లో మాజీ ఎంపీ, తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మబిక్షం విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్బంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...100 సంవత్సరాల ముగింపు సభకు చౌటుప్పల్ నుండి సిపిఐ శ్రేణులు తరలి వెళ్లడం జరిగిందని, ఖమ్మం లో జరిగే సభ భవిష్యత్ కమ్యూనిస్ట్ పోరాటాలకు ఒక మార్గానిర్దేశం చేసేలా ఉండబోతుందని అన్నారు. నూరేళ్ళ చరిత్రలో సీపీఐ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, వేలాది మంది అమరుల్ని ఈ దేశం కోసం అర్పించిన చరిత్ర సీపీఐ కి ఉందని,అమరవీరుల త్యాగాల్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ టౌన్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, పిల్లి శంకర్, టంగుటూరు రాములు,నీళ్ల బిక్షపతి, కాకి పాండు, ఎస్ ఏ రహమాన్,బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి అంజయ్య, కడవేరు కౌసల్య,దాసరి మనోహర్,గుండెబోయిన భాస్కర్, దాసరి కృష్ణ,గంగనబోయిన నర్సింహా, కుంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు





**చౌటుప్పల్.జనవరి 18. క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేక్ కట్ చేసి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లక్కారం గ్రామ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పబ్బు రాజు గౌడ్ రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చెరకు లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశ్రమంలోని అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. అనేక గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేన్ రెడ్డి రాజు,చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మోగుదాల రమేష్ గౌడ్ ,తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మునుగోడు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్, పెదగొని రమేష్ గౌడ్, పెద్దగోని మౌనిక గౌడ్,బొబ్బిళ్ళ మురళి, సర్పంచి తీగుళ్ల చంద్రయ్య, ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య,బక్క శ్రీనాథ్,తీగుళ్ళ పెంటయ్య దుబ్బాక ఆకాష్ రెడ్డి, చెవగొని వెంకటేష్ గౌడ్, చింతల శివప్రసాద్, దొడ్డి శివ, పబ్బతి వెంకటేష్, సుర్వి మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు



**చౌటుప్పల్.జనవరి 18. క్రైమ్ మిర్రర్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను పట్టణ కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుంకరిజంగయ్య గౌడ్ మాట్లాడుతూ... స్వర్గీయ ఎన్టీఆర్ 1983లో పార్టీ స్థాపించి అధికారంలోకి రాగానే పటేల్,పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలుగు తేజాన్ని తెలుగు ప్రజల ఔనత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. రాబోయే మున్సిపాలిటీ, జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో టిడిపి పోటీ చేసి విజయకేతనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నల్ల పర్వతాలు,మారగోని అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్, గుమ్మడి అంజిరెడ్డి, తడక కోటేశ్వర్, బొంగు బాదుషా గౌడ్, పోలోజు గోవిందా చారి, గోసుకొండ వెంకటేష్, యు శ్రీను గౌడ్, చిట్కా అశోక్ గౌడ్, బోదుల గణేష్, ఉపేందర్ చారి, అంతటి కృష్ణయ్య, సిగ్గిరెడ్డి సురేందర్ రెడ్డి, బిగ్గీ మహేష్,శివగోని రమేష్ గౌడ్,చిన్నం కృష్ణ, గుర్రం నరసింహ, గుర్రం కృష్ణ, ముమ్మడి లింగాచారి, బొడ్డు రాందాసు,ప్రచార కార్యదర్శి కృష్ణ తేజ, యాట వెంకటేష్, కొండూరు నరసింహ, ముత్యాల పాపిరెడ్డి, కందకట్ల రామకృష్ణ, తీగుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వెలుగులు నింపిన ఎల్ఈడి లైట్లు

**-సర్పంచ్ మారేపల్లి భాగ్యలక్ష్మి పాపారావు**

**క్రైమ్ మిర్రర్ శంకరపల్లి :** ఎల్వర్తి/కొజ్జాగూడ గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, అందులో భాగంగానే నేడు వీధిలైట్ల ఏర్పాటు కార్యక్రమం చేపట్టామని ఎల్వర్తి సర్పంచ్ మారేపల్లి భాగ్యలక్ష్మి పాపారావు అన్నారు. ఆదివారం నాడు ఎల్వర్తి మరియు కొజ్జాగూడ గ్రామాలలో సుమారు 150 ఎల్ఈడి లైట్లను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రతి వీధి చీకటి లేకుండా ఉండాలనే ఉద్దేశంతో నాణ్యమైన ఎల్ఈడి లైట్లను అమర్చినట్లు తెలిపారు. దీనివల్ల రాత్రి సమయాల్లో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు మరియు వృద్ధులకు ప్రయాణం సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కాంత్ రెడ్డి ,పార్టీ ప్రెసిడెంట్: ఆర్. వెంకట్ రెడ్డి ,మాజీ డిప్యూటీ సర్పంచ్: విక్రం రెడ్డి ,గ్రామ పెద్దలు మహేందర్ రెడ్డి ,చెన్నారెడ్డి గారు, వెలిమెల మల్లన్న , జగన్ మౌళి గోపాల్,అలానే వార్డు సభ్యులు, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, లైట్ల ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.





## నూతన ఎన్నికైన కురుమ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**హైదరాబాద్, జనవరి 18(క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన కురుమ సర్పంచులను సన్మానించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ట్రస్ట్ చైర్మన్ ఎగ్గే మల్లేశం ,రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేష్ ,హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. మొదట సర్పంచ్‌గా, తరువాత ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానందుకు తన కురుమ కులం గర్వంగా కారణమైందని చెప్పారు.“నేను కురుమ కులంలో పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. సర్పంచులు గ్రామాభివృద్ధి వైపు మొదటి మెట్టుగా నిలబడాలని,389బెల్0 ప్రజల సంక్షేమం కోసం పని చేయాలని సూచించారు. ప్రతి పని గ్రామ ప్రజల జీవితాలను మార్చే విధంగా ఉండాలని, సామాజిక సేవను ప్రాధాన్యంగా తీసుకోవాలని అభ్యర్థించారు. భవిష్యత్తులో పదిమంది సభ్యులు అసెంబ్లీలో ఉండాలని, ఆరు మంది పార్లమెంట్లో ఉండాలన్నారు..ఈ పదవులు కేవలం గౌరవం మాత్రమే కాదు, బాధ్యతలను నిర్వహించడానికి ప్రధాన సాధనం అని అన్నారు. ఈ పదవులు గ్రామ అభివృద్ధి, ప్రజలకు సేవ చేయడంలో మద్దతుగా నిలుస్తాయని స్పష్టం చేశారు.. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ,నూతనంగా గెలిచిన సర్పంచులను శాలువలతో సత్కరించి, మెమోటోలను అందించారు.

## బడుగు బలహీనవర్గాల పెన్నిధి ఎన్టీఆర్.

**- టిడిపి మండల అధ్యక్షుడు చుక్క శేఖర్ గౌడ్.**

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** బడుగు బలహీన వర్గాలను చైతన్యపరిచి వారికి పేదల పెన్నిధిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చుక్క శేఖర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రావణ్ కుమార్,గోపాల్, అగ్గి రాములు, కృష్ణయ్య, మల్లేష్,పాండు,లింగం,కృష్ణయ్య,చుక్క నరసింహ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సర్పంచ్ , ఉప సర్పంచ్ లను సన్మానించిన తెలంగాణ చేనేత ఐక్య వేదిక

**నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్ గిరి ఎం.పీ ఈటల రాజేందర్**



**ఎల్బీనగర్ జనవరి 18,(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన సర్పంచ్ , ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎల్బీనగర్ లోని స్వకులశాలి భవన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అధ్యక్షత వహించగా, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిధిగా విచ్చేసి చేనేత ఐక్యవేదిక క్యాలెండర్ ను అలాగే గెలుపొందిన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ ,ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఘనంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఈటల రాజేందర్ మాట్లాడుతూ గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియాజేస్తూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీ లు సత్తా చాటాలని అన్నారు. బీసీ ల రాజ్యాధికారం దిశగా ప్రతిఒక్క బీసీలు పాటుపడాలని అన్నారు. అలాగే పలువురు వక్తలు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు , బీసీ సంక్షేమ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , జెల్ల మార్కండేయులు , చేనేత దినోత్సవ రూపకర్త యర్రమాద వెంకన్న, సీనియర్ హై కోర్ట్ అడ్వకేట్ రాపోలు భాస్కర్, బి ఎన్ రెడ్డి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత తదితరులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్స్ పేరిట ప్రభుత్వాలు బీసీలను మోసం చేసారని, బీసీల ఎదుగుదలకు అడ్డుగా మారి బీసీ లను రాజకీయంగా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఎక్కడ బీసీలకు అవకాశం వచ్చిన పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని, జనరల్ స్థానాల్లో కూడా పోటీ చేయడానికి కూడా వెనకాడకూడదని అన్నారు. ముఖ్యంగా పద్మశాలీలు రాజకీయంగా వెనకబడ్డారని అలాగే పద్మశాలి సామాజిక వర్గం ప్రజలంతా మంచిమనుషులని , పద్మశాలి అంటేనే ప్రతిభశాలి లు అన్నారు. అలాగే చేనేత వృత్తిమీద ఆధారపడ్డ కార్మికులకు నేటి ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తూ కార్మికులను సంక్షేమ పథకాల పేరిట ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నేతన్న ఆత్మహత్యలు చేసుకొని మరణిస్తుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ ధ్వజమెత్తారు. వేముల బాలరాజు, బూర మల్లేశం, కర్నాటి మనోహర్, రాపోలు పుండరీకం, జెల్ల రఘు, మ్యాడం రామకృష్ణ చెరుకు మల్లయ్య, జెల్ల నరేందర్ ,అందే జ్యోతి, చెరుకు విజయ్ , ఏలే మహేష్ నేత, సామల స్వప్న, జెల్ల పర్వతాలు, ఎలగందులు కృష్ణవేణి, చెన్నూరి విజయలక్ష్మి, రావిరాళ శ్రీనివాస్, అశోక్, బండారి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు ఎన్ టి రామారావు

**పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, జనవరి 18 (క్రైమ్ మిర్రర్) :** తెలుగుజాతి ఇలవేలుపు, మరణం, జననం విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆ మహానుబావుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ అవార్డు గ్రహీత నందమూరి తారక రామారావు అని తెలియజేసారు. అన్న అనే పదానికి మారుపేరు, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించి ప్రజా సంక్షేమానికి సరికొత్త అర్థం చెప్పిన మహానుభావుడు అని అన్నారు. ఎంతో మందికి ఆయన స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడని, పేదల సంక్షేమం, మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు తపించారు. తెలుగు వారి అభ్యున్నతి, ఆత్మగౌరవం కోసం అలుపెరగని పోరాటం చేసిన యుగపురుషుడు, తెలుగు కీర్తి, తెలుగు ఠీవి, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా వారు ఎప్పటికీ జనం గుండెల్లో కొలువై ఉంటారు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు, శ్రేయభిలాషులు, మిత్రులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**-ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్**



**చౌటుప్పల్. జనవరి18. క్రైమ్ మిర్రర్ :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగడపల్లి రోడ్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమమును నిర్వహించి వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. అదేవిధంగా కారు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించి, పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్క ఆటోకు తప్పనిసరిగా సంబంధిత కాగితాలు ఉండాలని తెలిపారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తప్పవని, మద్యపానం సేవించి వాహనాలు నడపొద్దని హెచ్చరించారు. అజాగ్రత్తతో వాహనాలు నడిపి, మీకుటుంబ సభ్యులను వీధిపాలు చేయొద్దని సూచించారు. సురక్షితంగా ప్రయాణించి, సుభిక్షంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు,ఏఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు పరశురాములు,శంకర్ తదితర పోలీస్ సిబ్బంది, తదితర ప్రయాణికులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రకృతిని ఆచరిస్తే బుద్ధుడిని ఆచరించినట్లే

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రకృతిని నాశనం చేయడం వల్ల మానవ సమాజం ధ్వంసం అవుతుందని కవి గాయకుడు జయరాజ్ అన్నారు. బడంగ్ పేట్ సర్కిల్ పరిధిలోని జిల్లెలగూడా గాయత్రీ నగర్ సమతా నాలెడ్జి సెంటర్లో బుద్దిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించి, బుద్ధిష్ట సొసైటీ నాయకులు పరంధాములు, రిటైర్డ్ సైంటిస్టు రాజేశ్వరరావు, నూకల నరసింహ ఆధ్వర్యంలో 75వ బుద్దిస్ట్ ఫ్యామిలీ గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. కవి గాయకుడు మాస్టార్జీ జీ చందర్ పాడిన పాటలతో అందరిని అలరింపచేశాడు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, గౌతమ బుద్ధునిపై పాటలు పాడారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ ప్రకృతిని ఆచరిస్తే బుద్ధుడిని ఆచరించినట్లే అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను నిషేధించాలని, ప్లాస్టిక్ వలన మనుషులే కాకుండా పక్షులు, జంతువులు నాశనం అవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి బాగుంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడటం వలన నలుగురిలో ఒకరికి క్యాన్సర్ వస్తుందని, తాను బుద్ధున్ని ఆచరించడం, ప్లాస్టిక్ ని నిషేధించుకోవడం, ప్రకృతిని ప్రేమించడం వల్లనే నేను క్యాన్సర్ ను జయించానని అన్నారు. బౌదులుగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను




నిషేధించాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో బుద్ధుని చేర్చాడని, జాతీయ పతాకంలో బుద్ధుని చిహ్నమైన ధర్మచక్రం ఉందని, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బౌద్ధులు అంటే మొదలు క్రమశిక్షణ అలవర్చు కోవాలని, డా. బిఆర్ అంబేద్కర్ బుద్ధుని ఆచరించడం వలన అనుకున్న ఆశయాన్ని నెరవేర్చడం జరిగిందన్నారు. రిటైర్డ్ ఐఎఎస్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ దేశానికి బుద్ధిజమే మార్గదర్శమని, బుద్ధుని బోధనలే ప్రజలను జ్ఞానవంతులను చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట సొసైటీ నాయకులు డాక్టర్ సత్తయ్య, నరసింహ, రాజేశ్వరరావు, తెలంగాణ శ్యామ్, మాస్టార్ జి, బుద్ధిస్టులు అంబేద్కర్ రేట్లు పాల్గొన్నారు.



## జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ వాల్పోస్టర్ ఆవిష్కరణ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ సర్కిల్ బాలాపూర్ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో పార్టీలు, కుల సంఘాలకు అతీతంగా అఖిలపక్ష ఆధ్వర్యంలో ఈనెల 24న జరిగే సభను జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ వాల్పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులతోపాటు వివిధ కుల సంఘాల నాయకులు గ్రామ పెద్దలు సభను విజయవంతం చేయడానికి తీర్మానం చేయడం జరిగింది.

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ దంపతులు పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**రాజాపేట, జనవరి 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ దంపతులు కు ఇటీవలే చేతికి కాలిన తీవ్ర గాయాలు కాగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# మోహన్ నగర్ లో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్**

**ఎల్బీనగర్ జనవరి 18, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కొత్తపేట్ డివిజన్ పరిధిలోని మోహన్ నగర్లో శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో, బిజెపి నాయకులు ఉపేందర్ సింగ్, రామకృష్ణ గార్ల ఆధ్వర్యంలో కమర్షియల్ టాక్స్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్. ప్రతి అమావాస్య రోజు ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నటువంటి నిర్వాహకులను కార్పొరేటర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొగ్గారపు వరుణ్, బిజెపి కౌన్సిల్ మెంబర్ కాటా విజయ గౌడ్ దంపతులు, జిల్లా కార్యదర్శి వగ్గల సుందర్ నారాయణ మరియు సురేందర్,శ్రీరామ సేవా



సమితి సభ్యులు, బిజెపి నాయకులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయాలకు నూతన నిర్వచనం తెలిపిన మహానుభావుడు నందమూరి తారక రామారావు

- తెలుగు జాతి కీర్తిని ప్రపంచ నలుమూలలకు విస్తరింపచేసిన మహనీయుడు ఎన్టీఆర్
- నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, జనవరి 18 (క్రైమ్ మిర్రర్) :** రాజకీయాలకు నూతన నిర్వచనం తెలిపిన మహానుభావుడు, నటసార్వభౌముడు,



పద్మశ్రీ అవార్డు గ్రహీత నందమూరి తారక రామారావు అని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. తెలుగుదేశం నాయకులు దీపక్ చౌదరి ఆహ్వానం మేరకు జేఎన్టీయూ దగ్గర గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కూకట్పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మట్లాడుతు నందమూరి తారక రామారావు నటసార్వభౌముడు అని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగు జాతి కీర్తిని ప్రపంచ నలుమూలలకు విస్తరింపచేసిన మహనీయుడు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి తెలుగు జాతిని భారత దేశం గర్వపడేలా చేశారని అన్నారు. రామారావు స్ఫూర్తి తో ప్రస్తుత రాజకీయ నాయకులు రాష్ట్రలను పాలించాలని అన్నారు. జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా ప్రజలందరి హృదయాల్లో నిలిచిపోయిన మహానాయకుడు నందమూరి తారక రామారావు

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, జనవరి 18 (క్రైమ్ మిర్రర్) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకుని వసంత నగర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కులమతాలకు అతీతంగా ప్రజలందరి హృదయాల్లో నిలిచిపోయిన మహానాయకుడని కొనియాడారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు జీవిఆర్, గోపిశెట్టి రఘు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, డివిజన్ అధ్యక్షురాలు రజిత, రామారావు చౌదరి, కిలారి బాబు, కొల్లి సత్యనారాయణ, చావా శ్రీనివాసరావు, ఏకనారాయణ, పొడుగు అప్పారావు, మూసపేట్ డివిజన్ ప్రెసిడెంట్ రాజు, జనార్దన్, నాని, కమ్మ సంఘ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్టీఆర్ ఘన నివాళులు అర్పించారు. పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీడీపీ పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఒక్కటై ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తగా, ఎన్టీఆర్ ప్రాంగణం భావోద్వేగాలతో నిండిపోయింది. ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని, ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ ఈ సందర్భంగా తెలిపారు.



# వేపకు డైబ్యాక్ సెగ-అంతరించిపోతున్న అపర సంజీవని

**హైదరాబాద్, జనవరి 18(క్రైమ్ మిర్రర్):** పచ్చదనానికి ప్రాణవాయువు అయిన వేప మౌనంగా కూలిపోతుంటే-రేపటి తరానికి మిగిలేది పశ్చాత్తాపమేనా పల్లె గడపల నుంచి పట్టణాల రహదారుల దాకా ఒకప్పుడు నీడనిచ్చిన, ఆరోగ్యానికి అండగా నిలిచిన వేప చెట్లు నేడు మౌనంగా కూలిపోతున్నాయి. ఆయుర్వేదానికి ప్రాణం, వ్యవసాయానికి రక్షణ కవచం, గ్రామీణ వైద్యానికి చిరునామా అయిన వేప-ఇప్పుడు ఒక "నిశ్శబ్ద శత్రువు" బారిన పడింది. పచ్చదనం మోడువారిపోతుంటే, మన సంస్కృతిలోని ఆనవాళ్లు కళ్లముందే కరిగిపోతున్నాయన్న ఆందోళన ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోంది. ఇది కేవలం ఒక చెట్టుకు వ్యాధి మాత్రమే కాదు ఇది పర్యావరణ సంక్షోభానికి ముందస్తు హెచ్చరిక...



**ముప్పేట దాడి: ఎందుకు వేప చెట్లు ఎండిపోతున్నాయి?**

వేప చెట్లు ఒకే కారణంతో కాదు ఒకదానికొకటి తోడై పనిచేస్తున్న బహుముఖ దాడులతో బలహీనమవుతున్నాయి.

డైబ్యాక్ -ప్రాణాంతక శిలీంధ్ర వ్యాధి ఈ వ్యాధి ఫోమోప్సిస్ అజాడిరాక్టే అనే శిలీంధ్రం వల్ల వస్తుంది.

**లక్షణాలు:**

పై నుంచి కిందకు కొమ్మలు ముదురు గోధుమ రంగులోకి మారడం ఆకులు, చిగుర్లు ఎండిపోవడం

పువ్వులు వికసించకపోవడం

పండ్లు రాలిపోవడం చివరికి చెట్టు మొత్తం ఎండిపోవడం

ఇది నెమ్మదిగా వ్యాపించినా చెట్టు మొత్తాన్ని చంపే ప్రమాదకర చంపే వ్యాధి. టీ మస్కిటో బగ్ -లోపలి ద్వారాలు తెరుస్తున్న కీటకం ఈ కీటకం వేప చిగుళ్ల నుంచి రసాన్ని పీల్చి వేస్తుంది.

ఇది చేసిన గాయాల ద్వారానే శిలీంధ్రాలు చెట్టు లోపలికి ప్రవేశిస్తాయి. ఈ వ్యాధికి ఇది ప్రధాన సహాయకుడుగా పనిచేస్తుంది. పరాన్నజీవి (లోరాంథస్)-చెట్టును లోపల నుంచే ఖాళీ చేసే శత్రువు పిచ్చుకల ద్వారా వ్యాపించే ఈ పరాన్నజీవి మొక్క, వేప కొమ్మలపై పెరిగి చెట్టులోని పోషకాలను పీల్చి చెట్టును నిస్సహాయంగా మారుస్తోంది. వాతావరణ మార్పులు-వ్యాధులకు అనుకూల వాతావరణం అకాల వర్షాలు గాలిలో అధిక తేమ ఉష్ణోగ్రతల మార్పులు ఈ పరిస్థితులు శిలీంధ్ర వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందడానికి దోహదపడుతున్నాయి..

సంరక్షణ చర్యలు: వేపకు పునర్జన్మ ప్రసాదిద్దాం!

వేపను రక్షించడం ఇంకా అలస్యం కాలేదు. సకాలంలో సరైన చికిత్స అందిస్తే చెట్టు తిరిగి కోలుకునే అవకాశం ఉంది.

కత్తిరింపులు ఒ బోర్డో మిశ్రమం

వ్యాధి సోకిన కొమ్మలను

ఎండిపోయిన భాగం కంటే 3 అంగుళాల దిగువకు

కత్తిరించాలి ఆ కొమ్మలను వెంటనే తగులబెట్టాలి

కత్తిరించిన చోట 1% బోర్డో మిశ్రమం

(మైలతుత్తు ం సున్నం పేస్ట్) పూయాలి ఇది శిలీంధ్ర వ్యాప్తిని అడ్డుకుంటుంది.

జీవ నియంత్రణ పద్ధతులు (సేంద్రియ పద్ధతి)

మట్టిలో వేయడం: 250 గ్రా. ట్రైకోడెర్మా విరిడిని

50 కిలోల పశువుల ఎరువుతో కలిపి

చెట్టు మొదట్లో వేయాలి

పిచికారీ:

లీటరు నీటికి 10 గ్రా. సుడోమోనాస్

చెట్టు అంతా తడిసేలా పిచికారీ చేయాలి

ఇది సహజ రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

రసాయన చికిత్స (తీవ్రత ఎక్కువైతే మాత్రమే)

లీటరు నీటికి

3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా

1 గ్రా. కార్బెండిజమ్

15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి

టీ మస్కిటో బగ్ నియంత్రణకు

2 మి.లీ. ప్రొఫెనోఫస్ లేదా డయోమిథోయేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి

వేరు ద్వారా మందు (రూట్ ఫీడింగ్)

పెద్ద చెట్లకు పిచికారీ కష్టమైనప్పుడు,పెన్సిల్ లావున్న వేరును ఏటవాలుగా కత్తిరించాలి10 మి.లీ. కార్బెండిజమ్ ద్రావణం ఉన్న కవర్‌లో వేరును ముంచి కట్టాలి లేదా పెద్ద పాదులు చేసి

50 లీటర్ల నీటిలో 50 గ్రా. కార్బెండిజమ్ కలిపి చెట్టు మొదళ్ళు తడిచేలా పోయాలి పోషకాలతోనే పునరుజ్జీవనం వ్యాధి బారిన పడిన చెట్టుకు అదనపు బలం అవసరం కాబట్టి చెట్టు వయస్సును బట్టి 100 -- 500 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ( ఎం ఓ పి ) ను చెట్టుకు అందించాలి పొటాష్ చెట్టులో సహజ రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఈరోజు వేపను రక్షించలేకపోతే, రేపు మనమే రక్షణ కోసం వెతకాల్సి వస్తుంది. ఔషధంగా మనల్ని కాపాడిన వేపౌపర్యావరణానికి ప్రాణం పోసిన వేప సంస్కృతికి ప్రతీకగా నిలిచిన వేప ఇప్పుడు మన చేతుల్లోనే తన భవితను పెట్టుకుంది. ఇది ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు,మన అందరి సామూహిక బాధ్యత... ఒక వేప చెట్టును కాపాడితే, ఒక కుటుంబం ఆరోగ్యాన్ని కాపాడినట్టే.. ఒక గ్రామం పచ్చదనాన్ని నిలబెట్టినట్టే.. ఒక తరం భవిష్యత్తును భద్రపరిచినట్టే..

వేపను కాపాడుదాం మన సంస్కృతిని రక్షించుకుందాం..

**జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు**



## శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, జనవరి 18 (క్రైమ్ మిర్రర్) :** సంక్రాంతి పండుగ సందర్భంగా తన సొంత గ్రామంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి జనంపల్లి పురేందర్ రెడ్డి సంక్రాంతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన ఇంటి విలవేల్పు శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవాలయంలో మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సన్నిధిలో పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు సమక్షంలో బంధువులు మిత్రులను అందరితో కలిసి ఘనంగా సంక్రాంతి వేడుకలు సంతోషంగా నిర్వహించుకున్నారు.

## ఇంటి నుండి వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యం



**కూకట్ పల్లి, జనవరి 18 (క్రైమ్ మిర్రర్) :** ఇంటి నుండి కాలినడకన వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన నెలకుర్తి వెంకటేశ్వర్లు (75) ఇంటి వ్యవహారాలు చూసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా తన కుమారుడైన నెల కుర్తి నంసింహారావు (37), నగరంలో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ కూకట్ పల్లి లోని విజ్ఞాన్ పూరి కాలనీ, మైత్రి నగర్ శ్రీధర్ నిలయంలో నివాసం ఉంటున్నాడు. అదృశ్యమైన వెంకటేశ్వర్లు రోజు మాదిరిగానే శనివారం ఉదయం ఆరు గంటల సమయంలో వాకింగ్ చేస్తానని వెళ్లి ఇంటికి తిరిగి రాకపోయేసరికి ఆందోళనకు గురైన కుమారుడు నరసింహారావు చుట్టుపక్కల వారిని, బంధుమిత్రుల దగ్గర వివరాలు అడిగి తెలుసుకోగా ఎంతకీ ఆచూకీ లభించక పోవడంతో కూకట్ పల్లి పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అదృశ్యమైన వ్యక్తి సుమారు 5.10 అంగుళాలు, తెల్ల రంగు చొక్క, దోతి ధరించి ఉన్నాడని ఎవరికైనా ఆచూకీ లభించినచో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు.

# తెలుగు జాతి కి ప్రతీకగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుక

**నివాళులర్పించిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.**

**ఎల్బీనగర్ 18, (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** ఎల్.బి నగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం పనమా చౌరస్తా వద్ద ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి 30వ వర్ధంతి సందర్భంగా కొడాలి.గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లు మంగారెడ్డి, సోలంకి రవి,విజయ్, లింగాచారి, మధుసూదన్ చారి మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పలపాడు సర్పంచు బీరప్ప

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపాడు గ్రామ ఆదివారం రోజున గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప మరియు మాజీ ఎంపిటిసి మర్యాల వెంకటేశ్వర్లుతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఊరు అభివృద్ధికి సంబంధించిన పనుల కోసం మరియు ఉప్పలపహాడ్ నుండి మోదుబావిగూడెం వరకు కొత్తగా బీటీ రోడ్డు మంజూరు చేయాలని మరియు గ్రామానికి అనుసంధానంగా ఉన్న ఇతర కనెక్టివిటీ రోడ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. విన్నపంపై



మంత్రి మరియు ఎమ్మెల్యే అత్యంత సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు.

## శివ స్వాములకు అన్నప్రసాద వితరణ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివదీక్ష చేస్తున్న స్వాములకు ఆదివారం రోజు కొల్లోజు భాగ్యలక్ష్మి, శ్రీ"శే" కొల్లోజు బిక్షపతి మనవరాలు నేత్రశ్రీ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్న ప్రసాదం (బిక్ష)ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివ స్వాములు వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, గురుశివస్వామి అయోధ్య, నరసింహ



,శ్రీశైలం, శ్యామ్,విజయ్, ఉపేందర్, సందీప్, సాయి, రాజు, మల్లేష్, విప్లవ్, రవి, సురేష్,తదితర స్వాములు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం), జనవరి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్,మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా,మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి లు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సుదర్శన్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి,మాజీ వార్డు మెంబర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,సిపిఐ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయురాలి అదృశ్యం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** లబడంగ్పేట్ సర్కిల్ జడ్పిహెచ్ఎస్ లో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న అరుణ అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీత మెడోస్లో నివసించే అరుణ వయస్సు 58 బడంగ్పేట్ లోని జడ్పీహెచ్ఎస్ లో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న అరుణ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నదని ఈనెల 17న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి ఇంటికి చేరలేదని, మహిళ ఆచూకీ తెలిసినవారు మీర్పేట్ పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని సన్మానం చేసిన అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు జల్లా మధుసూదన్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు మెంబర్లకు శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు జల్లా మధుసూదన్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ కదారు అంజిరెడ్డి,4 వ వార్డు సురపెల్లి వెంకటేశం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి నూతనంగా ఏర్పడిన పాలకమండలి అహర్నిశలు కృషిచేసి నారాయణపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అదేవిధంగా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,వార్డు మెంబర్లు,రుద్ర భాస్కర్,ఇమ్మడి నగేష్,తదితరులు,పాల్గొన్నారు.





## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 18:** సంక్షేమాన్ని పేదవాడి ఇంటి ముందు నిలిపినటువంటి గొప్ప నాయకుడు సంఘసంస్కర్త తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆలేరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రేగు బాల నరసయ్య కొనియాడారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బల పద్మా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పక్కనే ఉన్న కామ్రేడ్ ధర్మపక్షం విగ్రహానికి పూలమాలాంకరణ చేసి మాట్లాడడం జరిగింది. తెలుగువారికి జరుగుతున్నటువంటి అన్యాయాన్ని సహించలేక పార్టీని ఏర్పాటు చేసి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన గొప్ప చైతన్య మూర్తి కేంద్రంలో అహంకారపూరితంగా ఉన్నటువంటి ప్రభుత్వాన్ని పడగొట్టి సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చూపించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి,ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మామిడి మోహన్ రెడ్డి,పట్టూరి శంకర్,స్వామి,లక్ష్మీ నారాయణ,బత్తిని ఆగయ్య, నాతి బిక్షపతి,గోవర్ధన్,మల్లం నరసయ్య,నల్ల దయానందం, నియోజకవర్గ నాయకులు మచ్చ నరసింహా గౌడ్,కళ్యాణ్, బాబురావు గౌడ్,ముక్కెర్ల శ్రీశైలం యాదవ్,సుంచు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సైబర్ నేరాలు డ్రగ్స్ పైన అవగాహన కలిపించిన సీఐ హనుమంత్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో ఆదివారం రోజున ఆత్మకూరు (ఎం)సీఐ హనుమంత్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా రోడ్డు భద్రత,సైబర్ నేరాలు,డ్రగ్స్ పైన గ్రామ ప్రజలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ వార్డ్ మెంబర్స్,పెద్దలు, చిన్నలు,గ్రామ యూత్, తదితులు పాల్గొన్నారు.

